


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఆదిలాబాద్

మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్

బుధవారం 05 నవంబర్ 2025 పేజీలు 08




మత్స్యకారులకు ఉపాధి కోసం

# చేప పిల్లల పంపిణీ

● జిల్లాలోని 380 చెరువులు/రిజర్వాయర్లు ఉన్నాయి ● మంచిర్యాల నియోజకవర్గంలో 51.58 లక్షల ఉచిత చేప పిల్లలు పంపిణీ చేయడం జరుగుతుంది ● ఫిబ్రవరి, మార్చి 2026 నాటికి చేప పిల్లలు వృద్ధి చెందుతాయి ● జిల్లాలో 345 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు ● గ్రేడ్ ఏ రకానికి క్వింటాలుకు 2 వేల 389 రూపాయలుగా మద్దతు ధర ● సాధారణ రకానికి క్వింటాలుకు 2 వేల 369 రూపాయలుగా మద్దతు ధర ● కొనుగోలు కేంద్రాలలో మౌళిక వసతుల ఏర్పాటు ● జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

మత్స్యకారుల సంక్షేమంలో భాగంగా వారికి ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం ఉచితంగా చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని లక్షెట్టిపేట మండలం గుల్లకోట ప్రాంతంలో శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు బ్యాక్ వాటర్‌లో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)పి. చంద్రయ్య, జిల్లా మత్స్యశాఖ అధికారి అవినాష్, మండల తహసిల్దార్ దిలీప్ కుమార్‌తో కలిసి చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2025 - 26 సంవత్సరానికి గాను జిల్లాలో 223.93 లక్షల చేప పిల్లలు పెంచేందుకు ప్రతిపాదన సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు.జిల్లాలోని 380 చెరువులు/రిజర్వాయర్లు ఉన్నాయని, వీటిలో 369 సీజనల్ చెరువులలో 115.65 లక్షల 35- 40 మిల్లీమీటర్ల సైజు గల చేప పిల్లలు, 5 పేరినియల్, 6 రిజర్వాయర్లలో 108.28 లక్షల 80-100 మిల్లీమీటర్ల సైజు గల చేప పిల్లలను వదలడం కొరకు నిర్ణయించడం జరిగిందని తెలిపారు.

మిగితా.. 2లో

---

మహిళల భద్రత పై జిల్లా పోలీసుల

# ప్రత్యేక దృష్టి

- జిల్లాలో మొట్ట మొదటిసారిగా పోలీస్ అక్క కార్యక్రమానికి శ్రీకారం - జిల్లాలో షీ టీంతో సంయుక్తంగా పోలీసు అక్క కార్యక్రమం కొనసాగింపు
- ఎస్పీ అఖిల్ మహాజన్

2లో



---

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు

# త్వరగా పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**

**వాంకిడి ,సూర్య మేజర్ న్యూస్ :**





నిరుపేదల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. మంగళవారం జిల్లాలోని వాంకిడి మండలం జైత్పూర్ గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పథకంలో జైత్పూర్ గ్రామం మొదటి విడత ఇందిరమ్మ మోడల్ గ్రామంగా ఎంపికైందని, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని లబ్ధిదారులు త్వరగా పూర్తి చేసి ఇండ్ల ప్రారంభానికి సిద్ధం చేసుకోవాలని తెలిపారు. గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణము చివరి దశలో ఉండడం సంతృప్తికరంగా ఉందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కొరకు ప్రభుత్వం ఇసుకను ఉచితంగా అందిస్తుందని, లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. గృహ నిర్మాణ శాఖ అధికారులు ప్రతి రోజు కుటుంబ పరిధిలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పర్యవేక్షించి లబ్ధిదారులకు అవసరమైన సూచనలు అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ పి. డి. వేణుగోపాల్, ఇంజనీరింగ్ అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.


---

రైతులకు ఇబ్బంది కలుగకుండా

# పత్తి కొనుగోలు చేపట్టాలి

**-డ జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల,నవంబర్ 04, సూర్య మేజర్ న్యూస్**



రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పత్తి కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో అధికారులు, జిన్నింగ్ మిల్లుల యజమానులతో పత్తి కొనుగోలు ప్రక్రియ నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పత్తి కొనుగోలు ప్రక్రియ రైతులకు ఇబ్బందులు కలగకుండా పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. ప్రభుత్వం సి సి ఐ ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి పత్తి కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. 2025- 26 సంవత్సరంలో మద్దతు ధర క్రింద సి.సి.ఐ. కు పత్తి విక్రయించేందుకు ప్రభుత్వం ప్రారంభించిన కపాస్ కిసాన్ యాప్ లో రైతులు తమ వివరాలు నమోదు చేసుకుని, పత్తి విక్రయానికి స్లాట్ బుక్ చేసుకునే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈసారి ఎల్ 1, ఎల్ 2, ఎల్ 3 స్థాయిలలో స్లాట్ బుకింగ్ జరుగుతుందని, ఎల్ 1 లో 75 శాతం స్లాట్ బుకింగ్ తర్వాత ఎల్ 2 ఓపెన్ అవుతుందని, ఎల్ 2 లో 75 శాతం స్లాట్ బుకింగ్ తర్వాత ఎల్ 3 ఓపెన్ అవుతుందని, రైతులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. నిబంధనల ప్రకారం పత్తిలో తేమ శాతం, ఇతర అంశాలను పరిగణలోకి తీసుకుని రైతుల వద్ద నుండి పత్తి కొనుగోలు చేయాలని సూచించారు. లక్షెట్టిపేట, బెల్లంపల్లి/తాండూర్ ప్రాంతాలలో కొనుగోలు కేంద్రాలు త్వరగా ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. దళారులు కొనుగోలు చేసిన పత్తిని కొనుగోలు కేంద్రాల లోనికి అనుమతించకూడదని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, జిల్లా మార్కెటింగ్ అధికారి షహబుద్దీన్, విద్యుత్ శాఖ అధికారి ఉత్తమ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---

# ట్రాఫిక్ రూల్స్ పై

## అవగాహన కలిగియుండాలి

**- మంచిర్యాల డిసిపి భాస్కర్**



**లక్షేటి పేట్,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రతి ఒక్కరు తప్పకుండా ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కలిగియుండాలని మంచిర్యాల డిసిపి ఎగ్గిడి భాస్కర్ అన్నారు.లక్షెట్టిపేట పోలీసుల ఆధ్వర్యంలో పట్టణంలోని శ్రీనివాస గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కార్యక్రమానికి డిసిపి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ( మిగితా ..2లో )

సూర్య www.suryaa.com

బుధవారం 05 నవంబర్ 2025

# మత్స్యకారులకు ఉపాధి కోసం చేప పిల్లల పంపిణీ

**- జిల్లాలోని 380 చెరువులు/రిజర్వాయర్లు ఉన్నాయి - మంచిర్యాల నియోజకవర్గంలో 51.58 లక్షల ఉచిత చేప పిల్లలు పంపిణీ చేయడం జరుగుతుంది - ఫిబ్రవరి, మార్చి 2026 నాటికి చేప పిల్లలు వృద్ధి చెందుతాయి - జిల్లాలో 345 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు - గ్రేడ్ ఏ రకానికి క్వింటాలుకు 2 వేల 389 రూపాయలుగా మద్దతు ధర - సాధారణ రకానికి క్వింటాలుకు 2 వేల 369 రూపాయలుగా మద్దతు ధర - కొనుగోలు కేంద్రాలలో మౌళిక వసతుల ఏర్పాటు - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మొదటి పేజీ తరువాయి...**

మంచిర్యాల నియోజకవర్గంలో 51.58 లక్షల ఉచిత చేప పిల్లలు పంపిణీ చేయడం జరుగుతుందని, 15 నుండి 20 రోజులలో కార్యక్రమాన్ని పూర్తిచేసే విధంగా రూట్ మ్యాప్ తయారుచేసి ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గుల్లకోట ప్రాంతంలో మంగళవారం రోజున 24 లక్షల 42 వేల చేప పిల్లలను విడుదల చేయడం జరిగిందని తెలిపారు. చేపలపై ఆధారపడిన మత్స్య సొసైటీలు, మత్స్యకారుల అభివృద్ధి కోసం ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, జిల్లాలో స్వయం సహాయక సంఘాలకు మొబైల్ చేపల విక్రయ వాహనాలను నడిపించేందుకు ప్రోత్సహించడం జరిగిందని తెలిపారు. ఫిబ్రవరి, మార్చి 2026 నాటికి చేప పిల్లలు వృద్ధి చెందుతాయని, దాదాపు 1 వేయి మంది చేపలు పట్టేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. జిల్లాలో వినియోగంతో పాటు ఎగుమతి చేసేందుకు సరిపడా చేపల అభివృద్ధి జరుగుతుందని, ప్రణాళిక ప్రకారం సకాలంలో చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని



పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు.

అనంతరం గుల్లకోటలో లక్ష్మీ ప్రసన్న గ్రామ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం వరి ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన ఉత్పత్తులను కొనుగోలు చేస్తుందని తెలిపారు. జిల్లాలో 345 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, గ్రేడ్ ఏ రకానికి క్వింటాలుకు 2 వేల 389 రూపాయలు, సాధారణ రకానికి క్వింటాలుకు 2 వేల 369 రూపాయలుగా మద్దతు ధర నిర్ణయించడం జరిగిందని, సన్న రకం వడ్లకు గత సంవత్సరం మాదిరిగా మద్దతు ధరతో పాటు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ అందించడం జరుగుతుందని తెలిపారు. రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం కొనుగోలు చేసిన



ధాన్యాన్ని వెంటనే కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులకు తరలించాలని తెలిపారు. ప్రతి కొనుగోలు కేంద్రానికి 20 టార్పాలిన్ కవర్లను అందించడం జరిగిందని, ఎవరికైనా రానట్లయితే మార్కెటింగ్ అధికారుల సమన్వయంతో టార్పాలిన్ కవర్లను పొందాలని, అకాల వర్షాల నుండి ధాన్యం తడవకుండా కాపాడాలని తెలిపారు. ఒకవేళ ధాన్యం తడిచినట్లైతే వెంటనే తమకు సమాచారం అందించాలని, డ్రయ్యర్స్, క్లీనర్స్ సరిపడా అందుబాటులో ఉన్నాయని, వాటిని వినియోగించి ధాన్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేసేందుకు పూర్తిస్థాయిలో చర్యలు చేపట్టడం జరుగుతుందని, కొనుగోలు కేంద్రాలలో త్రాగునీరు, నీడ మౌలిక వసతులు కల్పించడంతో పాటు ఎలక్ట్రానిక్ తూకం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, గోనె సంచులు, టార్పాలిన్ కవర్లను అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల భద్రత పై జిల్లా పోలీసుల ప్రత్యేక దృష్టి

**- జిల్లాలో మొట్ట మొదటిసారిగా పోలీస్ అక్క కార్యక్రమానికి శ్రీకారం. - జిల్లాలో షీ టీంతో సంయుక్తంగా పోలీసు అక్క కార్యక్రమం కొనసాగింపు - ఎస్పీ అఖిల్ మహాజన్**

**ఆదిలాబాద్, నవంబర్ 4 సూర్య మేజర్ న్యూస్**

స్థానిక సాంఘిక సంక్షేమ కళాశాల ,పాఠశాల నందు 250 మంది విద్యార్థినిల సమక్షంలో జిల్లాలో మొట్టమొదటిసారిగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ చేతుల మీదుగా పోలీస్ అక్క అనే కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించడం జరిగింది. పాఠశాల విద్యార్థులకు జిల్లా పోలీస్ వ్యవస్థ మరింత చెరువు కావడానికి జిల్లా ఎస్పీ ఆదిలాబాద్ జిల్లాలోని మొట్టమొదటిసారిగా పోలీస్ అక్క పేరుతో ప్రతి పోలీస్ స్టేషన్ కు చెందిన ఒక మహిళ పోలీసు కానిస్టేబుల్ చే పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు, మహిళల పట్ల విద్యార్థినుల పట్ల జరిగే నేరాలపై అవగాహనను కల్పించనున్నారు. పాఠశాల బాలురకు, బాలికల పట్ల ప్రవర్తించవలసిన తీరును వివరించనన్నారు. జిల్లాలోని ప్రతి ఒక్క పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు పోలీస్ స్టేషన్‌కు సంబంధించినటువంటి మహిళా పోలీసు వారానికి రెండు,మూడు రోజులు పలు పాఠశాలలను సందర్శించి వారితో సమావేశం నిర్వహించి వారికి అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నారు, అదేవిధంగా గ్రామాలను సైతం సందర్శిస్తూ మహిళలకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ముఖ్యంగా జిల్లాలో మొట్టమొదటిసారిగా ప్రారంభించిన ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం విద్యార్థుల తమ జీవితంలో వారి పట్ల జరిగిన అన్యాయాలను అఘాయిత్యాలను ధైర్యంగా జిల్లా పోలీసులకు




సమాచారం అందించాలని వారిలో ధైర్యసాహసాలను పెంపొందించడానికి తమ వంతు ప్రయత్నంగా ఈ కార్యక్రమం కొనసాగన ఉందని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ విద్యార్థులకు జరిగిన అన్యాయాలు మరుగున పడకుండా ఇతరులకు అదే రీతిలో అన్యాయాలు జరగకుండా అడ్డుకోవడానికి జిల్లా పోలీసు యంత్రాంగం పోలీసు అక్క పేరుతో విద్యార్థులకు దగ్గరై ఈవ్ టీజింగ్, గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్ లపై, రోడ్లపై ఆకతాయిల వేధింపులపై, బాల్యవివాహాలపై, సోషల్ మీడియా వేధింపులపై, ఫేక్ సోషల్ మీడియా ద్వారా విద్యార్థులకు ఇబ్బందులు కలిగించడం,ప్రేమ పేరుతో వేధింపులు, ఫోటోలను వీడియోలను తీసుకొని వాటి ద్వారా బ్లాక్మెయిలింగ్కు పాల్పడడం లాంటి వాటిని ధైర్యంగా జిల్లా పోలీసుల దృష్టికి తీసుకురావాలని వారి పేర్లను బయటకు రాకుండా సరైన న్యాయం చేసే దిశగా జిల్లా పోలీసు యంత్రాంగం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని హామీ ఇచ్చారు. అదేవిధంగా విద్యార్థినిలకు జీవితంలో ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని వాటిని సాధించే దిశగా చేయవలసిన కృషి పట్ల అదేవిధంగా విజయానికి కావలసినటువంటి పట్టదల,క్రమశిక్షణ సమయపాలన ఇలాంటి అంశాలపై వివరణ, ముఖ్యంగా మహిళలు తమ రక్షణకై తమ భద్రతకై తీసుకోవాల్సిన అంశాలు వివరించనన్నారు. విద్యార్థులు ఎలాంటి అత్యవసర సమయంలోనైనా జిల్లా షీ టీం బృందాలను లేదా డయల్ 100 ద్వారా పోలీసు యంత్రాంగాన్ని సంప్రదించవచ్చని తెలిపారు. షీటీంకు సంప్రదించాలంటే 8712659953 నెంబర్‌కు సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు. పోలీస్ స్టేషన్కు రాకుండా కేవలం సమాచారం ద్వారా తమ సమస్యలను పరిష్కరించే దిశగా పోలీసులు సరికొత్త నూతన విధానాలను అవలంబిస్తున్నట్లు మహిళలకు విద్యార్థులకు పూర్తి సహాయం అందిస్తూ జిల్లా పోలీసు యంత్రాంగం అందుబాటులో ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి ఉట్నూర్ కాజల్ సింగ్, డి.ఎస్..పి ఆదిలాబాద్ ఎల్ జీవన్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపల్ లలిత కుమారి, పట్టణ సిఐలు కర్ర స్వామి, బి సునీల్ కుమార్, కే ప్రభాకర్, కె నాగరాజు, ప్రణయ్ కుమార్, ప్రేమ్ కుమార్, అంజమ్మ, పోలీసు అక్క కార్యక్రమం విమెన్ కానిస్టేబుల్స్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కలిగియుండాలి - మంచిర్యాల డిసిపి భాస్కర్

**మొదటి పేజీ తరువాయి...**

ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ పోలీసులు పనిచేస్తున్నది ప్రజల రక్షణ కోసమే అని అన్నారు. నిత్యం మన ప్రాంతాల్లో వాహనాలపై వెళ్తున్న వారు వివిధ ప్రమాదాలకు గురై చనిపోతున్నారని అలా వాళ్లు చనిపోవడంతో ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయన్నారు. ఇట్టి ప్రమాదాలకు కారణాలు కేవలం మనం ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడమే అన్న విషయం మనం ప్రతి ఒక్కరం గుర్తుంచుకోవాలని మనమే కాకుండా మన వాళ్లకు కూడా ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన పెంచాలని అన్నారు.ఎలాంటి ప్రమాదాలు జరగకూడదని ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలని పోలీసులు ప్రజల రక్షణ కోసం ప్రజల కుటుంబాల సంతోషం ఉండాలని ఎన్నో విధాలుగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కొన్ని ప్రమాదాల్లో గాయపడ్డ వాళ్లని చనిపోయిన వాళ్ళని చూస్తే మనసు చలించిపోతుందని అలాంటి ప్రమాదాలకు నిర్లక్ష్యం మనం రూల్స్ పాటించకపోవడం అన్నారు. ఇప్పటికైనా ప్రతి ఒక్క డ్రైవర్ గాని ప్రతి ఒక్క వాహనదారుడు గాని తప్పకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. బైక్ నడిపే సమయంలో తప్పకుండా హెల్మెట్ ధరించాలని కారు నడిపి సమయంలో సీట్ బెల్ట్ ధరించాలని స్కూల్ పిల్లలను జాగ్రత్తగా డ్రైవర్లు తీసుకుపోవడం చేయాలని మద్యం సేవించి వాహనాలు నడపకూడదని రాష్ డ్రైవింగ్ నేరంగా భావించాలని అవగాహన కల్పించారు. అంతేకాకుండా ప్రతి ఒక్కరూ వాహన పత్రాలను సరిచూసుకోవాలని డ్రైవింగ్ లైసెన్స్ లేనిదే వాహనం నడపరాదన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తామని వాహనదారులతో డ్రైవర్లతో ప్రమాణం చేయించారు. అనంతరం కొంతమందికి హెల్మెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఏసిపి ప్రకాష్, లక్షట్ పేట సిఐ రమణమూర్తి, లక్సెట్టిపేట ఎస్సై గోపతి సురేష్ , ఎస్సై-2రామయ్య,దండేపల్లి ఎస్సై తహసియుద్దీన్,జన్నారం ఎస్సై అనూష తోపాటు పోలీస్ సిబ్బంది, రవాణా శాఖ అధికారులు, వాహనదారులు డ్రైవర్లు విద్యార్థులు పాల్గొన్నారు.



# ముధోల్ ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన జిల్లా సూపరిన్‌డెంట్

**ముధోల్,04నవంబర్,సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రమైన ముధోల్ ముధోల్ లోని ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిని తెలంగాణ వైద్య విధాన పరిషత్ జిల్లా సూపర్డెంట్ డాక్టర్ సురేష్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రి సిబ్బంది సమయపాలన, రోగులకు ఫార్మసీ మందులు అందుబాటులో ఉన్న విషయాన్ని సిబ్బందిని



అడిగారు. దీంతో కంటి సమస్యతో వచ్చిన రోగులకు జిల్లా వైద్యాధికారి స్వయంగా పరిశీలించి పరీక్షలను నిర్వహించారు. రోగులతో ఆప్యాయంగా మరాఠీలో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని గురించి వివరించారు. అనంతరం ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ అనిల్ కుమార్ జాదవ్ ను పలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రి విధి నిర్వహణ, రోగుల ఓపీ రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట వైద్యులు మల్లికార్జున్, స్త్రీవైద్య నిపుణులు వనజ, నర్సింగ్ ఆఫీసర్ సరోజ,కల్పన, ఆసుపత్రి సీనియర్ అసిస్టెంట్ దేవేందర్, టీబీ సూపర్వైజర్ లాలయ్య, స్టాఫ్ నర్సు సాయి చరణ్ తో పాటుఆరోగ్య మిత్ర గోపి తదితరులున్నారు.



సూర్య www.suryaa.com

బుధవారం 05 నవంబర్ 2025

## ఉపాధ్యాయులకు హెచ్ఆర్ఏ పెంచాలి

**నస్పూర్, నవంబర్ 4, సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలో ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయులకు హెచ్ఆర్ఏ పెంచాలని, పీఆర్టీయు టీఎస్ నాయకులు తెలిపారు.



మంగళవారం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ను కలిసి వినతి పత్రం అందించి మాట్లాడుతూ, మంచిర్యాల, నస్పూర్ మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలను కలుపుకొని, మంచిర్యాల కార్పొరేషన్ గా అప్ గ్రేడ్ చేయడంతో, కార్పొరేషన్ పరిధిలో పని చేస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయులకు, 8కిలోమీటర్ల పరిధిలో పని చేస్తున్నవారికి 17శాతం హెచ్ఆర్ఏ వర్తింపచేయాలని వారు కోరారు.

## మృతురాలి కుటుంబానికి న్యాయం చేయాలని ఎస్పీకి వినతి పత్రం ఇచ్చిన ప్రజా సంఘాలు

**కాగజ్నగర్, నవంబర్ 4, సూర్య మేజర్ న్యూస్:**

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా దాహేగాం మండలం గేర్రె గ్రామంలో



కుల దురహంకార హత్య కు గురి ఐన నిండు గర్భిణీ శ్రావణి కుటుంబానికి న్యాయం చేయాలని ఈ రోజు మంగళ వారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

## కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని జిల్లాలో ఉన్న దేవాలయాల వద్ద భక్తుల రద్దీ దృష్ట్యా ముందస్తు చర్యలు పటిష్ట బందోబస్తు - జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల

**నిర్మల్ ప్రతినిధి నవంబర్ 4, సూర్య మేజర్ న్యూస్**

జిల్లా వ్యాప్తంగా కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయాలకు విచ్చేసే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకొని, పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల తెలిపారు. ప్రధానంగా బాసర సరస్వతి దేవి ఆలయం, తానూర్ లోని విఠలేశ్వర స్వామి ఆలయం, కదిలి



పాపహరేశ్వర ఆలయం, నిర్మల్ పట్టణంలోని నగరేశ్వర స్వామి ఆలయం, దేవర కోట దేవస్థానం, వెంకటాపూర్ లోని మహాదేవ ఆలయం, శివకోటి మందిరాలు వంటి ప్రధాన దేవాలయాలలో పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉందని ఎస్పీ తెలిపారు. ప్రతి సంవత్సరం కార్తీక పౌర్ణమి సందర్భంగా ఈ ఆలయాలకు వెయ్యికి పైగా భక్తులు విచ్చేస్తారని, అందువల్ల పోలీస్ శాఖ ముందస్తు చర్యలు తీసుకొని పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. భక్తుల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ నియంత్రణ చర్యలు, పార్కింగ్ సదుపాయాలు, మహిళల భద్రతకు ప్రత్యేక సిబ్బంది, సీసీ కెమెరా పర్యవేక్షణ, పెట్రోలింగ్ బృందాలను ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలియజేసారు.

### ఐ ఎన్ టి యు సి ఇంచార్జ్ ఏరియా

## సెక్రటరీ గా పెట్టం శ్రీనివాస్

**శ్రీరాంపూర్, నవంబర్ 04, సూర్య మేజర్ న్యూస్:**

ఐ ఎన్ టి యు సి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్, సీనియర్ ఉపాధ్యక్షులు జట్టి శంకర్ రావు ఆధ్వర్యంలో, మంగళవారం ఐ కే వన్ ఎ, ఐ కే ఓ సి. ఐ



ఎన్ టి యు సి ఇంచార్జ్ ఏరియా సెక్రటరీగా పెట్టం శ్రీనివాస్ ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పెట్టం శ్రీనివాస్ మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి బాధ్యతలు అప్పగించిన, సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్, ఏరియా ఉపాధ్యక్షులు జెట్టి శంకర్ రావు కు కృతజ్ఞతలు తెలిపారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా ముందుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఐ ఎన్ టి యు సి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కోతుల నివారణ కొరకు ఉద్యమ బాట పట్టిన ఖానాపూర్ వాసులు

### కోతులను తరలించే వరకు ఉద్యమం ఆగదు... మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కల్వకుంట్ల నారాయణ

**ఖానాపూర్ టౌన్ నవంబర్ 4 సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో కోతులను నివారించాలని కోరుతూ పట్టణ ప్రజలు ఉద్యమ బాట పట్టినారు. ఎన్టీఆర్ విగ్రహం నుండి ర్యాలీగా వెళ్లి తహసిల్దార్ కు, మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రాలు సమర్పించినారు. ఈ సందర్భంగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ కోతులను పట్టణము నుండి తరలించేవరకు ఉద్యమం ఆగదు అన్నారు. గత సంవత్సరం కోతుల దాడిలో వృద్ధురాలు చనిపోయిందని, ఎంతోమంది గాయపడుతున్నారని, ప్రజలు భయం భయంగా జీవిస్తున్నారని అన్నారు. పండ్ల షాపు వారు, అంగట్లో కూరగాయలు అమ్మేవారు, కిరాణా దుకాణదారులు, రైతులు ప్రతినిత్యం కోతులతో యుద్ధం చేయవలసి వస్తుందని అన్నారు. గృహిణుల పై, బడికి వెళ్లే పిల్లల పై, వృద్ధులపై కోతులు ఎక్కువగా దాడులు చేస్తున్నాయని




అన్నారు. మెట్ల మీద కోతులు కూర్చుండడంతో బంగ్లా మీద నుండి కిందికి రాలేకపోతున్నామని ప్రజలు వాపోతున్నారు. ఏదైనా సంచి పట్టుకొని రోడ్డు మీద నడుస్తుంటే, ఎక్కడినుండో కోతులు వచ్చి సంచిని ఎత్తుకు వెళ్తున్నాయని అన్నారు. సంచి ఇవ్వకుంటే మీద పడి దాడులు చేస్తున్నాయని అన్నారు. రోడ్డుమీద కోతులు విచ్చలవిడిగా సంచరించడంతో, రోడ్డుమీద నడవడం దినదిన గండంగా మారిందని అన్నారు. ప్రజల ప్రాణాలను హరిస్తున్న కోతులను తక్షణమే అధికారులు ఇక్కడి నుండి పునరావాస కేంద్రానికి తరలించాలని డిమాండ్ చేసినారు. కోతులను తరలించకుంటే ఉద్యమమును ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ప్రస్తుతం ఈ ఉద్యమంలో 12 వార్డుల ప్రముఖులు మాత్రమే పాల్గొన్నారని, కోతుల తరలింపు జరగకుంటే 12 వార్డుల ప్రజలను వెంటబెట్టుకుని ఉద్యమిస్తామని అన్నారు. కోతుల తరలింపు గురించి మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్ సానుకూలంగా స్పందించినారు. కోతుల బాధను పై అధికారులకు తెలియజేసి, వీలైనంత త్వరగా పరిష్కార మార్గం చూపుతామన్నారు. ఈ కార్యక్రమంలో కోతుల నివారణ ఉద్యమ ప్రారంభకులు అమంద శంకర్, పుర ప్రముఖులు పంబాల భీమేష్, అల్లాడి వెంకటేశ్వర్లు, బీసీ రాజన్న, సంజీవ్ రావ్, నంది రామయ్య, కిషన్ రెడ్డి, శేఖరయ్య, పి గంగాధర్, ఎం ఏ వకీల్, అమంద రాజలింగు,లాండేరి శ్రీనివాస్, చంద్రహాస్, బీసీ రమేష్, ప్రవీణ్, ప్రభాకర్, ప్రమోద్ కుమార్, వినోద్ కుమార్, లోకిని రాము, సంపత్ రావు, సతీష్ కుమార్, గట్ల నర్సయ్య, నరేందర్, రాజేందర్, రాజేశ్వర్, సురేష్, దాసరి శ్రీనివాస్, రమేష్, నిమ్మల శ్రీనివాస్, చంద్రశేఖర్, వాహబ్ ఉద్దీన్, జమీర్, రషీద్ ఖాన్, ఆడెపు శివ సాయి, నరేష్, పోశెట్టి, ఎనుగందుల నారాయణ, ఎనుగందుల కుమార్, అప్సర్ తదితరులు ఉన్నారు.

### నూతన పత్తి రకం క్షేత్రాలను

## పరిశీలించిన శాస్త్రవేత్తల బృందం

**నెన్నెల, నవంబర్ 04, సూర్య మేజర్ న్యూస్**

ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం వరంగల్, కృషి విజ్ఞాన కేంద్రం బెల్లంపల్లి శాస్త్రవేత్తల బృందం మంగళవారం మండలంలోని బొప్పారం గ్రామానికి చెందిన కే. రాజమౌళి, కన్నెపల్లి మండలం దాంపూర్ గ్రామానికి చెందిన టి. నాగేశ్వర్ రావు అనే రైతులు ప్రయోగాత్మకంగా వేసిన నూతన పత్తి



వంగడాల క్షేత్రాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి పంటలపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. అనంతరం రైతులకు ప్రస్తుత వ్యవసాయ పరిస్థితులకు అనుగుణంగా ప్రత్తి వంగడాలను అందించాలానే ఉద్దేశ్యంతో ప్రాంతీయా వ్యవసాయ పరిశోధన స్థానం వరంగల్ నుండి నూతనంగా రూపొందించామన్నారు. అధిక సాంద్రత ప్రత్తి సాగు ప్రాజెక్ట్ లో భాగంగా ప్రయోగాత్మకంగా వేసిన ప్రత్తి రకం డబ్ల్యూజీసీవి - బిజి - 26 వేసినటువంటి రైతు క్షేత్రలను పరిశీలించారు. రైతులతో మాట్లాడుతూ తక్కువ విస్తీర్ణంలో ఎక్కువ మొక్కలు నాటాలన్నారు. దీంతో రెండు మూడు సార్లు పత్తి సేకరించే బదులు ఒకేసారి ఏరుకోవచ్చని తద్వారా అధిక లాభాలు గడించవచ్చని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ప్రాంతీయ కేంద్రం పత్తి ప్రధాన శాస్త్రవేత్త డా. జి. వీరన్న, ప్లాంట్ బ్రీడర్ డా. ప్రశాంత్, కృషి విజ్ఞాన కేంద్రం, బెల్లంపల్లి శాస్త్రవేత్తలు డా. ఎన్. మహేష్, ఎ. నాగరాజు, మండల వ్యవసాయ అధికారి సృజన రైతులు తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**లక్సెట్టిపేట, నవంబర్ 04, సూర్య మేజర్ న్యూస్:**

పట్టణంలోని ఆంధ్ర బోర్ కు చెందిన బైక్ మెకానిక్ ఎర్రోజుల సత్యనారాయణ (50) అనే వ్యక్తి బాత్రూంలో కాలుజారిపడి మృతి చెందాడు. మృతుడు గత నెల 30వ తేదీన ఇంట్లో బాత్రూంలోకి వెళ్ళగా బాత్రూంలో బీపీ ఎక్కువ అయి కాలుజారి పడిపోగా కుటుంబ సభ్యులు గమనించి లక్సెట్టిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వైద్యుల పరీక్షించి తలలో బ్లడ్ క్లాట్ అయిందని మెరుగైన చికిత్స కోసం కరీంనగర్ ప్రతిమ ఆస్పత్రిలో చేర్పించి చికిత్స చేయించగా చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం చనిపోయాడు. మృతునికి భార్యకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతుని అన్న ఎర్రోజుల శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ సుధాకర్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## గడ్డి మందు తాగి వ్యక్తి మృతి

**మందమర్రి, నవంబర్ 4, సూర్య మేజర్ న్యూస్**

గడ్డి మందు తాగి మృతి చెందిన ఘటన మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పట్టణ ఎస్సై శివనీతి రాజశేఖర్ వెల్లడించిన వివరాల ప్రకారం సర్కిల్ పరిధిలోని ఊరు రామకృష్ణాపూర్ గ్రామానికి చెందిన సింగరేణి ఉద్యోగి మెంగని శ్రీకాంత్ (31)కు 11 సంవత్సరాల క్రితం



వివాహం అయ్యింది. కొన్ని రోజులు సజావుగా సాగిన వీరి సంసారం గత నాలుగు సంవత్సరాలుగా వీరి మధ్య తగాదాలు చోటు చేసుకోవడంతో నెల రోజుల క్రితం ఇరువురి పరస్పర అంగీకారంతో విడాకులు (మ్యూచువల్ డైవర్స్) తీసుకున్నారు. అప్పటి నుంచి శ్రీకాంత్ తీవ్రమైన మానసిక వేదనకు గురై చనిపోవాలని నిశ్చయించుకున్న అతను ఈనెల 1వ తారీఖు రాత్రి సమయంలో వ్యవసాయ పనుల నిమిత్తం ఇంటిలో అట్టి పెట్టుకున్న గడ్డి మందు (పెస్టిసైడ్) త్రాగి అపస్మారకస్థితిలో ఉండటంతో కుటుంబ సభ్యులు గుర్తించి వెంటనే మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్య చికిత్స కోసం హైదరాబాద్ లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి సిఫార్సు చేశారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందినట్లుగా వైద్యులు ధృవీకరించారు. మృతుని బావ అప్పని ప్రవీణ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

### సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసీ అందజేసిన

## ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి

**సోన్, నవంబర్ 4 సూర్య మేజర్ న్యూస్:**

సోన్ మండలం గాంధీనగర్ గ్రామానికి చెందిన అటక్ లాలాబాయి అనే మహిళ అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. ఆమెకు మెరుగైన చికిత్స నిమిత్తం రూ. 2.75 లక్షల సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసీ చెక్కును మంగళవారం కుటుంబ సభ్యులకు బీజేఎల్పీ నేత, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అందజేసారు. ఎల్ఓసీ మంజూరు చేయించిన ఎమ్మెల్యేకు లబ్ధిదారు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఇందులో మండల అధ్యక్షులు మార గంగారెడ్డి, బీజేపీ నాయకులున్నారు.



# రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతీ పౌరుడి బాధ్యత

## - రోడ్డు భద్రతపై వార్డు కమిటీ ఏర్పాటు, అవగాహన సదస్సు నిర్వహించిన బెల్లంపల్లి పోలీస్

**బెల్లంపల్లి, నవంబర్ 04, సూర్య మేజర్ న్యూస్:** బెల్లంపల్లి పట్టణంలోని పట్టణ సిఐ కే. శ్రీనివాసరావు రోడ్డు భద్రతపై వార్డ్ కమిటీ ఏర్పాటు మరియు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ హాజరయ్యారు. రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి పౌరుడి బాధ్యత, దీనిని నివారించడానికి ప్రజలు తమ వంతు సహాయ సహకారాలు అందించాలి. ఈ కార్యక్రమంలో సీఐ శ్రీనివాస రావు మాట్లాడుతూ ఇటీవల కాలంలో సంభవించిన రోడ్డు ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని క్రింది సూచనలు, సలహాలు అందజేశారు. వాహనదారుడు ఎల్లప్పుడూ జాగ్రత్తగా ఉంటూ కారులో వెళ్లేటప్పుడు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని, మోటార్ సైకిల్ పైన వెళ్లేవారు హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనం నడపడం చాలా ప్రమాదకరమని మరియు అది క్షమించరాని నేరం అన్నారు. రోడ్డుపై వెళ్లేటప్పుడు అతివేగంగా వెళ్లకుండా ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ ఉండాలన్నారు.త్రిబుల్ రైడింగ్ కూడా రోడ్డు ప్రమాదాలకు



కారణం అని సూచిస్తూ వాహనదారుడు ప్రతి ఒక్కరు కూడా డ్రైవింగ్ లైసెన్స్ లు కలిగి ఉండాలన్నారు. వాహనాన్ని నడిపే ప్రతి ఒక్క వాహనదారుడు వాహనానికి సంబంధించిన కాగితాలను కలిగి ఉండాలని మరియు వాటి వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ముఖ్యంగా ఈ మధ్యకాలంలో జరిగే రోడ్డు ప్రమాదాల గురించి వివరిస్తూ వాటిలో ఎక్కువగా యువత అతివేగంగా నడపడం, మద్యం సేవించి నడపడం, మత్తు పదార్థాలను సేవించి రోడ్డు ప్రమాదాల కారణమవుతున్నారని వివరించారు. డ్రైవింగ్ చేసేటప్పుడు సెల్ఫోన్ వాడకూడదని, అలా చేయడంవల్ల ప్రమాదం సంభవించే అవకాశం ఉందన్నారు. వాహనదారుడు పాఠశాల వద్ద, ఆస్పత్రిలో వద్ద మరియు జన సమూహం ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో హారన్ ను ఉపయోగిస్తూ నెమ్మదిగా వెళ్లాలని సూచించారు. రోడ్డు మలుపుల వద్ద,జంక్షన్ల వద్ద స్పీడ్ తగ్గించుకొని వెళ్లాలన్నారు. పోలీసు వారు వెహికల్ చెకింగ్ మరియు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించేది రోడ్డు ప్రమాదాల నివారణ కోసమేనని దీనిని ప్రజలు అర్థం చేసుకొని పోలీసు వారికి సహకరించాలని సూచించారు. తదుపరి బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ ప్రసంగిస్తూ వాహనాలు నడిపే ప్రతి ఒక్క డ్రైవరు డ్రైవింగ్ లైసెన్స్ తో పాటు సంబంధిత డాక్యుమెంట్లను కచ్చితంగా కలిగి ఉండాలన్నారు.వాహనదారులు ఎప్పుడు కూడా నిర్లక్ష్యం చేయకుండా ప్రయాణించేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని ఏదైనా ప్రమాదం సంభవిస్తే దానివల్ల జరిగే నష్టం పూడ్చలేనిదని మరియు కుటుంబాలు రోడ్డున పడి అనాథలు కావకుండా ప్రజలందరూ అప్రమత్తం త్తంగా ఉంటూ పోలీసు వారికి సహకరిస్తూ రోడ్డు ప్రమాదాలు సంభవించకుండా తమ వంతు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ కే శ్రీనివాసరావు స్వయంగా రోడ్డు భద్రత కు సంబంధించిన ప్రతిజ్ఞను చదివి కార్యక్రమానికి వచ్చిన ప్రతి ఒక్కరి చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ యొక్క కార్యక్రమంలో బెల్లంపల్లి ఏసిపి రవికుమార్, వన్ టౌన్ సిఐ కె. శ్రీనివాస రావు, పోలీసు సిబ్బంది మరియు బెల్లంపల్లి పట్టణ వార్డు కౌన్సిలర్లు మరియు ఆటో డ్రైవర్లు, ఇతర వాహనదారులు, ప్రజలు, యువకులు పాల్గొని ప్రతిజ్ఞ చేశారు.

---

### ఇంచార్జ్ పిఓగా నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన యువరాజ్ మర్మాట్‌ని సత్కరించిన సోషల్ మీడియా జిల్లా నాయకులు బాబా శ్యామ్ టైగర

**ఉట్నూర్ సూర్య మేజర్ న్యూస్ :** ఉట్నూర్ సబ్ కలెక్టర్ ఇన్చార్జ్ పిఓగాగా నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన యువరాజ్ మర్మాట్‌ని మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా



సత్కరించిన సోషల్ మీడియా జిల్లా నాయకులు బాబా శ్యామ్ టైగర్ బి ఆర్ ఎస్ వి మండల నాయకులు క్రాంతి కుమార్. ఈ సందర్భంగా బాబా శ్యామ్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో సేవలు అందించేందుకు వచ్చిన యువరాజ్ మర్మాట్‌కి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఇక్కడి ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని కోరారు.వారు సానుకూలంగా స్పందిస్తూ ఏజెన్సీ ప్రాంతంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిరంతరం సేవలు అందిస్తామని తేలిపారు.

---

## పత్తి రైతులకు తీరని నష్టం





**- భారీ వర్షాలకు నేలకొరిగిన పంట**

**- గిట్టుబాటు ధర కోసం రైతుల విన్నపం**

**సిరికొండ, నవంబర్ 4: సూర్య మేజర్ న్యూస్** మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు రైతుల కష్టానికి నీరు పోసాయి.ఏరివేతకు సిద్ధంగా ఉన్న పత్తి పంటలు వానకు తడిసి నేలపై రాలిపోతుండటంతో రైతులు లబోదిబోమంటున్నారు.పొలాల్లో బురద కుప్పలుగా పేరుకుపోవడంతో కోతలు నిలిచిపోయాయి. పంటల్లో మొలకలు రావడం ప్రారంభమవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దసరాకే పత్తి చేతికి రావాల్సి ఉన్నా,ఎడతెరిపి లేని వర్షాల కారణంగా దిగుబడి ఆలస్యమైంది. పైగా కూలీల కొరతతో ఏరివేత పనులు స్తంభించాయి.ఈ క్రమంలో వరుస వర్షాలు రైతుల ఆశలపై నీళ్లు చల్లాయి. ఇప్పటికే ఆగస్టు వర్షాలకు పత్తి కాతలు రాలిపోయాయని, ఇప్పుడీ వానకు కాయలు నేలకొరిగాయని, ఏడాది పొడవునా చేసిన కష్టం వృథా అయిపోయిందని రైతులు వాపోతున్నారు.వ్యవసాయ అధికారులు తెలిపిన వివరాల



ప్రకారం మండల వ్యాప్తంగా సుమారు రూ.18000 వేల ఎకరాల పైగా పత్తి పంట దెబ్బతిన్నదని తెలిపారు. ప్రస్తుతం పత్తికి ప్రభుత్వ మద్దతు ధర రూ.8,100గా ఉన్నా, ప్రైవేట్ వ్యాపారులు కేవలం రూ.6,500కే కొనుగోలు చేస్తున్నారు.అంతేకాక తడిసిన పత్తిని రూ.5,000కూ కొనడానికి సిద్ధం కావడం లేదని రైతులు చెబుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో పెట్టిన పెట్టుబడి తిరిగి రాకుండా రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తడిసిన పత్తికి గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు నష్టపరిహారం ఇవ్వాలని రైతులు కోరుతున్నారు.వర్షానికి తడిసిన పత్తిలో మొలకలు వచ్చాయి. చూస్తుంటే కన్నీళ్లు ఆగడం లేదు అంటూ రైతులు వేదన వ్యక్తం చేస్తున్నారు.

---

## అడ్వెంచర్ క్యాంప్

**ఇచ్చోడ సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇచ్చోడ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ అడ్వెంచర్ క్యాంప్ నిర్వహించారు. మంగళ వారం బోరిగామ, గాంధీనగర్ గ్రామాలలో లో జరుగుతున్న శీతాకాల శిబిరంలో నాలుగో రోజు అడ్వెంచర్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. దానిలో భాగంగా విద్యార్థులు చాలా ఉత్సాహంతో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బి శంకర్, యూనిట్ వన్ జిల్లా కోఆర్డినేటర్ సత్యనారాయణ ,, యూనిట్ 2 ప్రోగ్రాం ఆఫీసర్ ప్రభాకర్ విద్యార్థులు పాల్గొన్నారు.




---

### రెడ్ల నిరసన దీక్షలో జిల్లా రెడ్డి బంధువులు

**ఆదిలాబాద్, నవంబర్ 4, సూర్య మేజర్ న్యూస్**

హైదరాబాద్‌లో జరిగిన రెడ్డి నిరసన దీక్షలో ఆదిలాబాద్ రెడ్డి బంధువులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రెడ్డి ఐక్య వేదిక యూత్ జనరల్ సెక్రెటరీ క్యాతం శివప్రసాద్ రెడ్డి ప్రచార కార్యదర్శి గోపిరెడ్డి సవిన్ రెడ్డి రెడ్డి ఐక్య విధంగా సహాయ కార్యదర్శి ఎలుమ సంజయ్ రెడ్డి ఈసాధన సందర్భంగా శివ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రెడ్డి కార్పొరేషన్ ప్రకటించే వరకు ఈ ఉద్యమం ఆగదని పేర్కొన్నారు రాష్ట్రంలోఅన్ని పార్టీ ల్లో ఉన్న రెడ్డి నాయకులు ఇకనైనా బుద్ధి తెచ్చుకొని రాష్ట్ర రెడ్డి సంఘం నాయకులకు మద్దతుగా ఉండాలని లేదంటే భవిష్యత్తులో రెడ్ల చేతిలో చిత్ అవుతారని పేర్కొన్నారు.




---

### చదువుకున్న పాఠశాలను సందర్శించిన విశ్రాంతి చీఫ్ కమిషనర్

**ఇచ్చోడ సూర్య మేజర్ న్యూస్**

ఇచ్చోడమండలంలోని బోరిగామ గ్రామాన్ని,జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలను డా.గోపిడి చంద్రశేఖర్ రెడ్డి విశ్రాంత చీఫ్ కమిషనర్ మంగళ వారం సందర్శించడం జరిగింది.ఇందులో భాగంగా పాఠశాలను పరిశీలిస్తూ



విద్యార్థులకు కల్పిస్తున్న వసతులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని ముందుకు సాగాలని,ఉన్నత శిఖరాలు అధిరోహించాలని విద్యార్థులను కోరారు.తను ఒకటవ తరగతి నుంచి ఏడవ తరగతి వరకు చదువుకున్న పాఠశాల గణనీయంగా అభివృద్ధి చెందడం సంతోషకరంగా ఉందని ఈ యొక్క అభివృద్ధిని ఇలాగే కొనసాగించాలని ఉపాధ్యాయులను కోరారు.గతంలో పాఠశాల అభివృద్ధికి విరాళం అందచేశారు. మారుమూల గ్రామంలో జన్మించిన చంద్ర శేఖర్ రెడ్డి ఉన్నత స్థాయికి ఎదిగి హైద్రాబాద్‌లో స్థిర నివాసం ఉంటున్న, జన్మనించిన గ్రామము సందర్చిందడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేష్ ఉపాధ్యాయులు రమాకాంత్, వినోద్ కుమార్,సాంబన్న,నిఖిలేష్ ,త్రివేణి , గ్రామస్తులు పాల్గొన్నారు.

# భక్తుల సౌకర్యార్థం పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలి

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,నవంబర్ 4, సూర్య మేజర్ న్యూస్ :**

రెండవ అన్నవరంగా పేరుగాంచిన జిల్లాలోని దండేపల్లి మండలం గూడెం శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం ఆలయ ఈ.ఓ. శ్రీనివాస్‌తో కలిసి సత్యనారాయణ స్వామిని దర్శించుకుని కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయంలో చేపట్టిన





ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయానికి దాదాపు 1 లక్ష మంది వరకు భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున పోలీసు బందోబస్తు, త్రాగునీరు, భారీకేడ్లు, ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా అగ్నిమాపక వాహనాన్ని అందుబాటులో ఉంచాలని తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని అధికారులకు సూచించారు. భక్తులకు అవసరమైన పూజ స్థలం, సిబ్బంది అందుబాటులో ఉన్నారని తెలిపారు. అనంతరం మండలంలోని ద్వారక గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరిధిలో చేపట్టిన షెడ్యూల్డ్ తెగల సంక్షేమ వసతి గృహ భవన నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పాఠశాలను సందర్శించి తరగతి గదులు, మధ్యాహ్న భోజన నిర్వహణ, పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యా బోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. పాఠశాలలో పూర్తి స్థాయిలో సౌకర్యాలు ఉన్నందున విద్యార్థుల సంఖ్య పెంపొందించే విధంగా ఉపాధ్యాయులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. విద్యార్థులతో మాట్లాడుతూ పాఠశాలలో అందిస్తున్న సౌకర్యాలు, విద్యా బోధన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యువత చేతుల్లో శుభ్రత యజ్ఞం

## - సూర్యాపేట్ రోడ్‌పై పిచ్చిమొక్కల తొలగింపు కార్యక్రమం

**సిరికొండ, నవంబర్ 4, సూర్య మేజర్ న్యూస్**

గ్రామం అంటే కేవలం ఇళ్లు కాదు, మనసులు కూడా పరిశుభ్రంగా ఉండాలి. ఈ భావంతో సూర్యాపేట్ గ్రామ యువత ముందుకొచ్చారు. గ్రామ పటేల్ సూచన మేరకు గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా యువకులు స్వచ్ఛందంగా శ్రమదానం చేశారు. సూర్యాపేట్ గ్రామం నుండి సాత్మోరి రోడ్



వరకు రోడ్డుపై పెరిగిన పిచ్చిమొక్కలను బ్లేడ్ బండి సహాయంతో తొలగించారు. ప్రయాణికులకు ఇబ్బందులు కలిగిస్తూ, దుమ్ము, దోమల పెరుగుదలకు కారణమైన ఆ మొక్కలను సమూలంగా తొలగించడంతో రోడ్డు కొత్త అందాన్ని సంతరించుకుంది. మన గ్రామం మన బాధ్యత అనే నినాదంతో చిక్రం దుందిరావ్, మడవి మహేష్, మెస్రం నగేష్ ఆధ్వర్యంలో యువత బృందం పనిచేసింది. ఎవరి వ్యక్తిగత ప్రయోజనం లేకుండా, సేవా భావంతో చేసిన ఈ కార్యక్రమం గ్రామ ప్రజల హృదయాలను దోచుకుంది. గ్రామ పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ప్రజల ఆరోగ్యం కాపాడబడుతుందని, ప్రతి ఒక్కరూ తమ పరిసరాల పరిశుభ్రతపై బాధ్యతగా వ్యవహరించాలని యువత పిలుపునిచ్చారు.గ్రామ యువత చూపిన త్యాగస్ఫూర్తిని, గ్రామాభిమానాన్ని ప్రజలు ప్రశంసిస్తూ ఇదే నిజమైన సేవ అని అభినందించారు.

## ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలి

### - ఏపీవో శ్రావణ్ కుమార్

**వాంకిడి ,నవంబర్ 4,సూర్య మేజర్ న్యూస్**

ఉపాధి హామీ పథకంలో కల్పించే పనులను గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని ఏపివో శ్రావణ్ కుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని కనర్గం గ్రామంలో ఉపాధి హామీ గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా




గ్రామ సభలో గత సంవత్సరం కల్పించిన పనులు, కూలీలకు చెల్లించిన వేతనాలను వివరించారు. 2026–27 ఆర్థిక సంవత్సరంలో చేపట్టనున్న పనుల జాబితను చదివి లి వినిపించారు. కొత్త పనుల కొరకు రైతులు స్థానిక గ్రామ పంచాయతీ కార్యదర్శి వద్ద జాబ్ కార్డ్, పట్టా పాస్ బుక్ జిరాక్స్ ప్రతులతో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాంకేతిక సహాయకులు వెంకటేష్, పంచాయతీ కార్యదర్శి సౌమ్య, ఎఫ్ఎ రాజ్కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# పేద కుటుంబం పెద్ద సమస్య

## - దాతలు ఆదుకోండి

**కడెం,నవంబర్4, సూర్య మేజర్ న్యూస్ :**



కడెం మండలంలోని పెద్ద బెల్లాల్ గ్రామానికి చెందిన సంఘ దుర్గ భవాని మెదడులో వాటర్ బెలూన్స్ వ్యాధితో బాధపడుతుంది. దుర్గ భవానికి హైదరాబాదులోని ఓ ఆసుపత్రిలో ఆపరేషన్ కోసం సుమారు రూ.5 లక్షలు ఖర్చు అవుతాయని ఆసుపత్రి వైద్యులు వెల్లడించారు. దుర్గ భవాని భర్త మహేష్ రోజువారి కూలి కావడంతో ఆ కుటుంబం దిక్కుతోచని స్థితికి చేరుకుంది.వీరికి ఇద్దరు కుమార్తెలు.వారిది నిరుపేద కుటుంబం కావడంతో ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్నారు. తమ వైద్య ఖర్చులకోసం దాతలు ఎవరైనా ముందుకు వచ్చి సహాయం చేయాలని వేడుకుంటున్నారు.

### భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో

# రైతుల సమస్యలపై తాసిల్దార్ కు వినతి

**తలమడుగు నవంబర్ 4 సూర్య మేజర్ న్యూస్:**

ప్రభుత్వం రైతులను ఆదుకునే విధంగా ఉండాలిగానీ నష్టం చేసే విధంగా ఉండకూడదని భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భూమరెడ్డి



అన్నారు. తలమడుగు మండల కేంద్రంలోని రైతుల సమస్యల పట్ల తహసిల్దార్ రాజ్ మోహన్ కు వినతి పత్రాన్ని అందజేశారు. కిసాన్ సంఘ్ మండల నాయకులు వెంకట్ రెడ్డి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ 18% తేమ వరకు సిసిఐ ఎకరానికి 12 కుంటలు పత్తి పంటను కొనుగోలు చేయాలని అన్నారు. ఎలాంటి షరతులు లేకుండా సకాలంలో పంటను మద్దతు ధరకు కొనుగోలు చేయాలని అన్నారు. ఫసల్ బీమా వచ్చే రబి కాలానికి వెయ్యాలని సూచించారు. అధిక వర్షానికి నష్టపోయిన రైతులందరికీ నష్టపరిహారం అందించాలని కోరారు. రాష్ట్రమంతటా వరితో పాటు రైతు పండించే ప్రతి పంటకు 500 బోనస్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఎకరానికి 7 కుంటలు తీసుకుంటుంది అలా కాకుండా ప్రతి ఏటా ఎలా కొనుగోలు చేస్తుందో అలాగే ఎకరానికి 12 కుంటలు పత్తి కొనుగోలు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో భారతీయ కిసాన్ సంఘ్ తలమడుగు తాంసి అధ్యక్షులు వెంకట్ రెడ్డి, ఉమకాంత్ రెడ్డి జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ రైతులు నరేందర్ రెడ్డి, ప్రేమేందర్ రెడ్డి, రామ్ రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, అశోక్, వినోద్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నూతన అసిస్టెంట్ రిజిస్టర్ కు సన్మానం

**తలమడుగు నవంబర్ 4 సూర్య మేజర్ న్యూస్:**తలమడుగు మండల కేంద్రానికి చెందిన వాడ్నాల లక్ష్మణరావు కూతురు గ్రూప్2లో కోపరేటివ్ సొసైటీలో



అసిస్టెంట్ రిజిస్టర్ గా ఉద్యోగంలో బాధ్యతలు తీర్చుకోవడం జరిగింది .వారిని లైబ్రరీ చైర్మన్ మల్లెపూల నర్సయ్య మాజీ జడ్పీటిసి గోక గణేష్ రెడ్డి డిసిఒ మోహన్ లు కాలువతో సన్మానించి అభినందనలు తెలియజేశారు. ప్రజలకు సేవలు అందించి మండలానికి పేరు ప్రఖ్యాతలు తేవాలని కోరారు. మండలంలోని రుయ్యాడి గ్రామానికి చెందిన సుంకరి కృష్ణయ్య రిటైర్డ్ ఉపాధ్యాయులు మరణించడంతో వారి కుటుంబ సభ్యులను మాజీ జెడ్పిటిసి గోక గణేష్ రెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

### కళాశాలల మనుగడ కోసం

# వెంటనే బకాయిలు చెల్లించండి

**బోథ్ నవంబర్ 4, సూర్య మేజర్ న్యూస్:** పేద విద్యార్థుల చదువులు అపొద్దని బోథ్ వాగ్దేవి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ రాజశేఖర్ అన్నారు. మంగళవారం బోథ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కాలర్‌షిప్‌లు విడుదల



కాకపోవడంతో డిగ్రీ కళాశాలలన్నీ అంధకారంలోకి నెట్టబడ్డాయని, ప్రభుత్వం వెంటనే స్పందించి బకాయిలు చెల్లించాలని ఆయన అన్నారు. ప్రభుత్వ స్పందన లేకపోవడంతో వేరే దారి లేక ఈ నెల 3వ తేదీ నుంచి నిరవధిక బంద్ పాటిస్తున్నామని ఆయన తెలిపారు.ఫీజు బకాయిలను తక్షణమే విడుదల చేయాలని కోరుతూ మంగళవారం బోథ్ మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద అధ్యాపకులతో కలిసి ఆయన వినతిపత్రం సమర్పించారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 2008లో పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలనే గొప్ప ఆశయంతో ఈ ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని ప్రారంభించారని గుర్తుచేశారు.అయితే, గత మూడేళ్లుగా నిధులు విడుదల కాకపోవడంతో ఈ పథకం లక్ష్యం ఈరోజు పూర్తిగా దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తం చేశారు. నిధులు విడుదల కాకపోవడంతో ఇటు కళాశాల యాజమాన్యాలు అటు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే, ఫీజులు కట్టలేని నిస్సహాయ స్థితిలో ఉన్న విద్యార్థులు తమ చదువులను మధ్యలోనే ఆపేసే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. తమకు ప్రభుత్వంపై ఎలాంటి దురుద్దేశం లేదని స్పష్టం చేసిన రాజశేఖర్, ప్రభుత్వం తమ బాధ్యతగా చెల్లించాల్సిన బకాయి డబ్బులను విడుదల చేయకపోవడం వల్ల తమ కళాశాలల మనుగడ, అధ్యాపకుల ఉద్యోగాలు ప్రశ్నార్థకంగా మారిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం, కళాశాలలను ఆదుకోవడం కోసం ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న బకాయిలన్నింటినీ వెంటనే విడుదల చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా పలువురు అధ్యాపకులు తమ గోడును వెళ్ళబోసుకున్నారు. ప్రభుత్వం విద్యార్థుల ఫీజులు చెల్లించకపోవడంతో కళాశాల యాజమాన్యాలు తమకు జీతాలు కూడా ఇవ్వలేని దీన పరిస్థితుల్లో ఉన్నాయని వాపోయారు. బకాయిల విడుదల ఆలస్యమైతే, తామంతా నిరుద్యోగులుగా మారే అవకాశం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ఎల్కొచి రాజశేఖర్, యాజమాన్యం సభ్యులు ప్రవీణ్ రెడ్డితో పాటు అధ్యాపకులు ముత్యం సతీష్, కార్తీక్, ఆడెపు ప్రసాద్, రాజేశ్వర్, సురేష్, పండరి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బందులు కలగకుండా పత్తి కొనుగోలు చేపట్టాలి

## - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

రైతులకు ఇబ్బందులు కలుగకుండా పత్తి కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్ తో కలిసి జిల్లా వ్యవసాయ,మార్కెటింగ్, రవాణా, అగ్నిమాపక, పోలీస్ శాఖల అధికారులు, సి సి ఐ అధికారులు, జిన్నింగ్ మిల్లుల యజమానులతో పత్తి కొనుగోలు, జిన్నింగ్ మిల్లులలో ఏర్పాట్లు, కపాస్ కిసాన్ మొబైల్ యాప్ నిర్వహణ- రైతులకు అవగాహన, జిన్నింగ్ మిల్లులలో రక్షణ చర్యలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2025 - 26 సీజన్ పత్తి కొనుగోలుకు జిన్నింగ్ మిల్లుల యజమానులు, సి.సి.ఐ, మార్కెటింగ్ అధికారులు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని తెలిపారు. జిల్లాలో ఈ సీజన్ లో 3 లక్షల 30 వేల ఎకరాలలో పత్తి సాగు చేయడం



జరిగిందని, 38 లక్షల క్వింటాళ్ల పత్తి దిగుబడి వచ్చే అవకాశం ఉందని, ఆ దిశగా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. పత్తికి మద్దతు ధర 8 వేల 110 రూపాయలుగా నిర్ణయించడం జరిగిందని, జిల్లాలో 24 జిన్నింగ్ మిల్లుల ద్వారా సి సి ఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. కపాస్ కిసాన్ యాప్ ద్వారా స్లాట్ బుక్ చేసుకుని సకాలంలో కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే విధంగా మొబైల్ యాప్ వినియోగంపై వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధకారులు రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ప్రతి జిన్నింగ్ మిల్లులలో తనిఖీలు నిర్వహించి రక్షణ పరమైన ఏర్పాట్లను పరిశీలించాలని, మిల్లు నిర్వాహకులకు తగు సూచనలు చేయాలని తెలిపారు. రవాణా శాఖ అధికారులు రైతులు పత్తి విక్రయించేందుకు అవసరమైన వాహనాలు సిద్ధంగా ఉంచాలని, మిల్లులలో పనిచేసే కార్మికుల సంక్షేమంపై దృష్టి సారించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు త్రాగునీరు, నీడ మౌలిక వసతులు కల్పించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియ నిర్వహించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ జాస్తిన్ జోల్, మార్కెటింగ్ శాఖ అధికారి అశ్వక్ అహ్మద్, రవాణా శాఖ అధికారి రామ్ చందర్, సి సి ఐ అధికారులు, జిన్నింగ్ మిల్లుల యజమానులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధిహామీ నిధులను నిర్వీర్యం చేసిన సిబ్బంది

### - సామాజిక తనిఖీలో బట్టబయలైన ఉపాధి సిబ్బంది అవినీతి - ఉపాధిహామీ నిధులను తుంగలో తొక్కి మైనర్ పిల్లలతో పని చేయించిన వైనం

**ముధోల్, 04నవంబర్,సూర్య మేజర్ న్యూస్**

ముధోల్ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణంలో మంగళవారం ఉపాధిహామీ సామాజిక తనిఖీల గ్రామసభ ఏర్పాటు చేయడం జరిగింది. గత వారం రోజుల నుండి నిర్వహించిన ఉపాధిహామీ సామాజిక తనిఖీల్లో సిబ్బంది చేసిన అవినీతి బట్టబయలైంది.నిరుపేదలకు ఉపాధి కల్పించాలనే ధ్యేయంతో ప్రభుత్వం చేస్తున్న మంచి పథకాలను అధికారులు,సిబ్బంది కలిసి ప్రభుత్వ సొమ్మును నిర్వీర్యం చేశారు.ప్రతి ఏటా ఇదే తంతు జరుగుతూ వస్తోన్న వారు ఉపాధిహామీ సిబ్బంది రూపొందించిన రికార్డులతో క్షేత్ర స్థాయిలో జరిపిన సర్వేకి పొంతన లేకుండా ఉందని తనిఖీలు చేసిన అధికారులు తెలిపారు.పని చేసి కడుపు నింపుకునే పేదలను ఆసరా చేసుకుని బతికే



వారి వద్ద నుండి వారానికి 100 నుండి 200 రూపాయలను వసూలు చేసినట్లు తనిఖీలో బయటపడినట్లు సిబ్బంది తెలిపారు.అంతే కాకుండా హాజరు శాతం వేసే బుక్ ల కొరకు సైతం సుమారు 80 ఉపాధిపనికొచ్చిన కూలీల వద్దనుండి తలో 100 రూపాయలు వసూలు చేసినట్లు తనిఖీలో బయటపడినట్లు పేర్కొన్నారు.ఐతే బుక్ ల కొరకు డబ్బులు తీసుకున్న వారి పేర్లను తనిఖీ అధికారులు బట్టబయలు చేస్తలేరు.6 వ తేదీన జరిగే ప్రజావేదికలో ఉన్నతాధికారుల సమక్షంలో తనిఖీ నివేదిక పెడతామన్నారు.తనిఖీకి వచ్చిన అధికారులకు ఉపాధిసిబ్బంది రూపొందించిన రికార్డుల్లో మరెన్నో కీలక విషయాలు బయటపడ్డాయి.ముఖ్యంగా పనికి రాని వారి పేరిట డబ్బులు వేసినట్లు బయటపడింది. ఎపోళ్ల యశోద అనే జ్యోతిబా పూలే గురుకులలో పనిచేసే అటెండర్ పేరిట సైతం పనికొచ్చినట్లు మస్టర్లో చూయిస్తూ 3780 రూపాయలు ఆమె అకౌంట్ లో వేయించారు.పనికొచ్చిన కొందరి అటెండెన్స్ వేయక వారిని కార్యాలయం చుట్టూ తిప్పుకుంటూ ముప్పుల పాలు చేస్తున్నారు.ఉపాధిహామీ నిధులను పక్కదోవ పట్టించిన వారి వద్దనుండి నిధులు వెనక్కి తీసుకోవడంతో పాటు సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఏది ఏమైనప్పటికీ మండల కేంద్రంలోనే ఉపాధి హామీ పనుల్లో అవినీతి పాల్పడితే గ్రామాల్లో ఏ స్థాయిలో ఉంటుందోనని పలువురు చర్చించుకుంటున్నారు.

## బెల్లంపల్లి కొత్త బస్టాండ్ లో సౌకర్యాలు కల్పించాలి

### - బెల్లంపల్లిలో బస్సు డిపో ఏర్పాటు చేయాలి
### - ఏంసిపిఐయు పార్టీ నాయకుల డిమాండ్

**బెల్లంపల్లి, నవంబర్ 04, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి ఎంసీపీఐయు పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కొత్త బస్టాండ్ ముందు నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం ఎంసిపియు పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, జిల్లా సహాయ




కార్యదర్శి పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ బెల్లంపల్లిలో కొత్త బస్టాండ్ నుంచి కాంటవరకు రోడ్డు వెడల్పు చేస్తున్న కార్యక్రమం సందర్భంగా బస్సులను కొత్త బస్టాండ్ లోనే నిలిపివేయడం జరుగుతుందని బస్టాండ్ వచ్చే ప్రజలు, నీటి సౌకర్యం లేక, మూత్రశాలలు అపరిశుభ్రంగా వుంటున్నాయిని, అదేవిధంగా బస్టాండ్ ఏరియాలో చుట్టుప్రక్కల పిచ్చి మొక్కలు వేపుగా పెరిగాయని, బస్టాండ్ ఆవరణలో కరెంటు లేక వీధిలైట్లు లేక, ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని, బస్టాండ్ లోపలకి ఉన్నందున పోలీసుల ఆధ్వర్యంలో రాత్రిపూట ఒక్కసారైనా బస్ స్టాండ్ లోపల పర్యవేక్షించాలని కోరడం జరిగింది. కొత్త బస్టాండ్ లోని పలు సమస్యలు తీర్చనిలేని యెడల ఆసిఫాబాద్ డిపో మేనేజర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరిస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి అరెపల్లి రమేష్, పోలోజు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పరుగు పందాల పోటీలకు ఎంపికైన బెల్లంపల్లి సిఓఈ విద్యార్థులు


**బెల్లంపల్లి, నవంబర్ 04, సూర్య మేజర్ న్యూస్:**

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల సెంట్రల్ ఆఫ్ ఎక్సలెన్సీ నుంచి అండర్ 19 ఎస్జిఎఫ్ పరుగు పందాల పోటీలకు రాష్ట్రస్థాయి 8 మంది విద్యార్థులు ఎంపీకవడం పట్ల ప్రిన్సిపాల్ ఆకిడి విజయ్ సాగర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయి పోటీలలో పథకాలు సాధించి క్రీడా భవిష్యత్తును ఎంచుకోవాలని అదేవిధంగా సిఓఈ లో చదువుతోపాటు ఆటలలో జాతీయ అంతర్జాతీయ పథకాలు సాధించాలన్నారు. రాష్ట్రస్థాయి ఎంపికైన విద్యార్థులు బి. వినయ్, ఎం.హర్షిత్, సిహెచ్. అరవింద్, బీ. రాకేష్, రాజేష్, ఆర్. మణికంఠ, ఐ నిత్యానంద్, ప్రణవ్ మీరందరూ రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారు. ఉమ్మడి అదిలాబాద్ ఎస్ జి ఎఫ్ అండర్ 19 కార్యదర్శి డి. బాబు రావు విద్యార్థులకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఓవరాల్ ఛాంపియన్ సాధించాలని సూచించారు. డిఐఈ ఓ అంజయ్య విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ తన్నీరు గోపి, సీనియర్ ఉపాధ్యాయులు కొండల రావు, దశరథం, ఎన్ఎస్ వర్మ, ఆకుదారి రాజేష్, శ్రీలత, వ్యాయామ ఉపాధ్యాయులు అల్లూరి వామన్ ముచ్చకుర్తి, రాజశేఖర్ పాల్గొని విద్యార్థులకు అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు.



## ఎంపీడీవోకు ఘన సన్మానం

**ముధోల్,04అక్టోబర్,సూర్య మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన ముధోల్



మండల పరిషత్ కార్యాలయంలో ఇటీవలే నూతన ఎంపీడీవో గా లవకుమార్ బాధ్యతలను చేపట్టారు మంగళవారం ముధోల్ మండల గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షులు చాతరాజు దుర్గ ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి పథకాలను లబ్ధిదారులకు అందేందుకు కృషి చేస్తానని ఎంపీడీవో తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఎంపీఓ శివకుమార్ ముత్యం రెడ్డి ఉన్నారు.

## గౌడ కులస్తుల సర్వసభ్య సమావేశాన్ని విజయవంతం చేయండి

**ముధోల్04నవంబర్,సూర్య మేజర్ న్యూస్ :**

మండల కేంద్రమైన ముధోల్ లో గౌడ కులస్తుల సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా మోకు దెబ్బ జాతీయ అధ్యక్షులు అమరవేణి నర్సాగౌడ్ హాజరు కానున్నట్లు నియోజకవర్గ అధ్యక్షులు ఆకుల అంజి గౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటీవల భైంసా పట్టణంలోని గౌడ సంఘ భవనంలో జిల్లా గౌడ సంఘం అధ్యక్ష ఎన్నికలను నిర్వహించారు. జిల్లా అధ్యక్షులుగా చేపూరి కనక గౌడ్, కార్యనిర్వాక అధ్యక్షులుగా ముష్కం అశోక్ గౌడ్, రాష్ట్ర కోశాధికారిగా గర్గుల మురళి గౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకున్న సభ్యులను బుధవారం ముధోల్ మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. గౌడ కుల సంఘం సభ్యులు సకాలంలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి, మరొకరికి తీవ్ర గాయాలు

**జన్నారం, నవంబర్ 04, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం మండలం చింతగూడ, మహమ్మదాబాద్ గ్రామాల మధ్య మంగళవారం ఉదయం లారీ బైక్ ఢీకొని బైక్ నడుపుతున్న ఆడాయి మారుతి (25) అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందగా చుక్క గంగాధర్ అనే వ్యక్తికి తీవ్ర గాయాలు కాగా హుటాహుటిన 108 వాహనంలో చికిత్స నిమిత్తం లక్షట్టిపేట ప్రభుత్వాసుపత్రికి తరలించడం జరిగిందని ఎస్సై గొల్లపల్లి అనూష తెలిపారు.



మండలంలోని సింగరాయపేట కు చెందిన ఆడాయి మారుతి, చుక్క గంగాధర్ లు ఫ్యాషన్ ప్రో బైక్ పై సుతారి పని నిమిత్తం జన్నారం వైపు నుంచి తాళ్ళపేట వైపు వెళ్తుండగా తాళ్లపేట వైపు నుంచి జన్నారం వైపు వెళ్తున్న లారీ నెం.ఏపి 39 యూక్యూ 6579 అతి వేగంగా, ఎదురుగా వచ్చి బైకును బలంగా ఢీకొట్టడంతో మృతి చెందాడనీ ఎస్సై అనూష తెలిపారు. గంగాధర్ ను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించామని తెలిపారు. మృతుడి తండ్రి ఆడాయి భీము ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నూజివీడు కు చెందిన లారీ డ్రైవర్ కెలారి బలరామకృష్ణ పై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. పోస్ట్ మార్టం నిమిత్తం ఆడాయి మారుతి మృతదేహాన్ని లక్షట్ పేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందని ఆమె తెలిపారు.

# ఉద్యమ చరిత్రలో చెరగని ఆశాజ్యోతి విటి అబ్రహం

## - సిపిఐ, ఏఐటీయుసి ఆధ్వర్యంలో అబ్రహంకు ఘన నివాళి

**మందమర్రి, నవంబర్ 4, సూర్య మేజర్ న్యూస్.**

సింగరేణి కార్మికుల అమోఘ చిహ్నం, కార్మికుల ఆశాజ్యోతి కామ్రేడ్ విటి అబ్రహం పేరు ఉద్యమ చరిత్రలో చిర స్థాయిగా నిలిచి ఉంటుందని భారత కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (సిపిఐ), సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) నాయకులు తెలిపారు. మంగళవారం సిపిఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో దివంగత కార్మిక ఉద్యమ నేత విటి అబ్రహం 41వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.





పట్టణంలోని యూనియన్ కార్యాలయంలో బ్రాంచ్ ఉపాధ్యక్షుడు భీమానాథుని సుదర్శన్ అధ్యక్షతన నిర్వహించిన వర్ధంతి కార్యక్రమంలో కామ్రేడ్ అబ్రహం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం యూనియన్ కార్యాలయం నుండి పట్టణంలోని మార్కెట్ ప్రాంతంలోని విటి అబ్రహం స్థూపం వరకు ర్యాలీగా వెళ్లి, విటి అబ్రహం స్థూపానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ, ఏఐటీయూసీ నేతలు మాట్లాడుతూ విటి అబ్రహం కేరళ రాష్ట్రంలో పుట్టి, జార?ండ్ రాష్ట్రంలో అండర్ మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్న సమయంలో యాజమాన్యం కార్మికులపై అణిచివేత ధోరణిని, కార్మికులను బానిసలుగా చూడటాన్ని నిరసిస్తూ, యాజమాన్యంతో పోరాడి, విధులకు రాజీనామా చేశారని, అనంతరం ఉద్యోగ రీత్యా మందమర్రి పట్టణానికి వచ్చి, ఏఐటీయూసీ కార్యాలయంలో టైపిస్టుగా చేరి, కార్మికులకు చేరువై, కార్మికుల సమస్యలు పరిష్కరిస్తూ, అంచలంచెలుగా ఏఐటీయూసీ కేంద్ర కమిటీ సభ్యునిగా ఎన్నికై, పేద ప్రజల భూములను లాక్కున్న భూస్వాములకు ఎదురు తిరిగి భూములు ఇప్పిచ్చిన ఘనత అబ్రహందని కార్మిక వర్గానికి చేసిన సేవలను కొనియాడారు. అబ్రహం లాంటి నాయకులు ఉంటే తమ ఆటలు సాగవని భూస్వాముల గుండాలు, సికాస ముసుగులో నవంబర్ 4,1984న పట్టణంలోని రామన్ కాలనీలోని అబ్రహం తన ఇంట్లో భుజిస్తున్న సమయంలో కత్తులు, గొడ్డల్లతో దాడి చేసి హతమార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ దాడిలో అతని సతీమణి, పిల్లలపై కనికరం లేకుండా వారిపై కూడా దాడి చేయడం చేశారని, ఒక విప్లవకర నీతి నిస్వార్థంగా ఉండే కార్మిక నాయకుని చనిపోయే రోజు అతని ఇంట్లో నులక మంచం, రౌతెండి గిన్నెలు, కంట్రోల్ బియ్యంతో జీవనం గడిపిన సామాన్య జీవి బక్కపలచటి వ్యక్తి బాకులాంటి మొనగాడు వీటి అబ్రహం అని, అతనిని చంపినటువంటి వ్యక్తులు రాను రాను కాలగర్భంలో కలుస్తున్నారని, అప్పుడు అతనిని చంపిన వ్యక్తులు మురిసిపోయినారు కావచ్చు కానీ అతని విజ్ఞానాన్ని, ఆశయాన్ని చంపలేరని ఇది జగమెరిగిన సత్యమని, సింగరేణి కార్మిక వర్గం ఉన్నంతకాలం కామ్రేడ్ వీటి అబ్రహం ఆశయాలతో ముందుకు పోతామని వక్తలు బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, సెంట్రల్ సెక్రటరీ ఎండి అక్బర్ అలీలు అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సహాయ కార్యదర్శి సోమిశెట్టి రాజేశం, మందమర్రి పట్టణ సిపిఐ కార్యదర్శి కామెర దుర్గరాజ్, ఆర్కెపి బ్రాంచి వైస్ ప్రెసిడెంట్ సిపిఐరాష్ట్ర సమితి సభ్యులు ఇప్పకాయ లింగయ్య, బ్రాంచ్ జాయింట్ సెక్రెటరీ కంది శ్రీనివాస్, ఏరియా నాయకులు పెద్దపెల్లి బానయ్య, ఎగ్గేటి రాజేశ్వరరావు, ముల్కలపల్లి వెంకటేశ్వర్లు, జి సుదర్శన్ రెడ్డి, సిపిఐ సీనియర్ నాయకులు రాయబారపు వెంకన్న, ఎండి రసూల్, పిట్ కార్యదర్శిలు సిహెచ్ పి శర్మ, కలువల శ్రీనివాస్, పారిపెల్లి సంజీవ్ కుమార్, మర్రి కుమార్, ఆంటోనీ దినేష్, వీరన్న,అన్ని గనుల డిపార్ట్మెంట్ల కార్యకర్తలు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో

## విద్యార్థుల సంఖ్యను పెంపొందించాలి

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి,నవంబర్ 04, సూర్య మేజర్ న్యూస్ :**

ప్రభుత్వ విద్యా వవస్థను ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని, ఈ నేపథ్యంలో విద్యార్థుల సంఖ్యను పెంపొందించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్



ధోత్రే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లాలోని 11 ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ లతో విద్యార్థులు, అధ్యాపకుల హాజరు, ముఖ గుర్తింపు యాప్, విద్యాబోధన, మౌలిక వసతుల కల్పన అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యావ్యవస్థలు బలోపేతం చేస్తూ అనేక కార్యక్రమాలు చేపడుతుందని, ఈ నేపథ్యంలో జూనియర్ కళాశాలలలో పూర్తి సదుపాయాలు కల్పించడం జరిగిందని, విద్యార్థుల సంఖ్య పెంపొందించే విధంగా కృషి చేయాలని తెలిపారు. కళాశాలలలో విద్యార్థుల హాజరు 100 శాతం ఉండేలా అధ్యాపకులు పర్యవేక్షించాలని, విద్యార్థుల గైర్హాజరుపై వారి తల్లిదండ్రులతో మాట్లాడి ప్రతిరోజు క్రమం తప్పకుండా హాజరయ్యేలా కృషి చేయాలని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన అందించాలని, విద్యార్థులను ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు సిద్ధం చేయాలని, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్ష ఫలితాలలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపే విధంగా ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. ముఖ గుర్తింపు ద్వారా విద్యార్థుల హాజరు తీసుకోవాలని, యు డైస్ యాప్ లో విద్యార్థుల వివరాలు నమోదు చేయాలని తెలిపారు. కళాశాలలలో త్రాగునీరు, విద్యుత్, బెంచీలు, ఫ్యాన్లు, ఆర్. ఓ. ప్లాంట్ల ఏర్పాటు, మరమ్మత్తు పనులు త్వరగా పూర్తి చేసే విధంగా ఇంజనీరింగ్ అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాధ్యమిక విద్యాశాఖ అధికారి రాందాస్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయి విద్యార్థుల టాలెంట్ పరీక్షల్లో కిష్టాపూర్ విద్యార్థుల ప్రతిభ

**జన్నారం, నవంబర్ 04, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం మండల కేంద్రంలో గల బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం జరిగిన మండల స్థాయి విద్యార్థుల టాలెంట్ పరీక్షల్లో కిష్టాపూర్ హై స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. వ్యాసరచన, ఉపన్యాసం, ప్రతిభ పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షలకు న్యాయ



నిర్ణేతలుగా శోభారాణి, స్వరూప రాణి లు వ్యవహరించారు. వ్యాసరచన పోటీలలో కిష్టాపూర్ హైస్కూల్ విద్యార్థులైన కట్ల సాకేత్, ఉపన్యాసంలో కొత్తపెల్లి త్రివేధ, ప్రతిభా పరీక్షల్లో ఎల్.శ్వేత లు ప్రథమ శ్రేణిలో నిలిచారు. వీరిని జిల్లా స్థాయికి ఎంపిక చేయడం జరిగిందని ఎంఈఓ విజయ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జి రామన్న, బి. రాజేందర్, జి రాజన్న, అలాగే స్టేట్ బెస్ట్ టీచర్ అవార్డు గ్రహీత దాముక కమలాకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# చేవెళ్ల బస్సు ప్రమాదం మృతుల కుటుంబాలకు టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క సానుభూతి

**ఉట్నూర్ సూర్య మేజర్ న్యూస్ :**

హైదరాబాద్, నవంబర్ 4: చేవెళ్ల మండలం మీర్జాగూడ వద్ద జరిగిన బస్సు ప్రమాదం తీవ్రంగా కలిచివేసిందని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ఉపాధ్యక్షురాలు మరియు ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క ఒక ప్రకటనలో తెలిపారు.ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబ సభ్యులకు ఆమె ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ప్రమాద ఘటనా స్థలంలోని దృశ్యాలు ఎంతో బాధ కలిగించాయని, దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఈ దుర్ఘటనలో మృతి చెందిన కుటుంబాలను ఆదుకునేందుకు ప్రభుత్వం తగిన పరిహారంతో పాటు అన్ని రకాల సాయం అందించే చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారని ఆమె పేర్కొన్నారు.ప్రమాదాల సందర్భంలో ఆర్టీసీ తరఫున అందించే బీమా సదుపాయాలతో పాటు బాధిత కుటుంబాలకు భరోసా కల్పించే చర్యలు వేగంగా చేపట్టాలని సీఎం సంబంధిత అధికారులను ఆదేశించారని సుగుణక్క తెలిపారు.

## రవికాంత్ యాదవ్ ను

# పరామర్శించిన కవిత

**తలమడుగు నవంబర్ 4 సూర్య మేజర్ న్యూస్:**

తలమడుగు మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మేకల రవికాంత్ యాదవ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా ఆయనను సోమవారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో తెలంగాణ రాష్ట్ర జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పరామర్శించారు.ఈ సందర్భంగా ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# విద్యార్థుల భవిష్యత్తు

## గురువుల చేతుల్లోనే ఉంది

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి,నవంబర్ 04, సూర్య మేజర్ న్యూస్ :**

విద్యార్థుల భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉందని, వారి భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత గురువులదేనని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కోర్టు రోడ్డు మార్గంలో గల ఇండియన్



ఇంగ్లీష్ మీడియం 1వ తరగతి విద్యార్థులు కలెక్టరేట్ ను సందర్శించి జిల్లా కలెక్టర్ ను కలిసి చాక్లెట్ అందజేయగా పాఠశాల యాజమాన్యం పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భావి భారత పౌరులను తీర్చిదిద్దడంలో గురువుల పాత్ర బాధ్యతాయుతమైనదని, విద్యార్థుల భవిష్యత్తును సన్మార్గంలో మార్చే గురుతర బాధ్యత ఉపాధ్యాయుల చేతులలో ఉందని అన్నారు. విద్యార్థులకు బాల్యం నుంచి మంచి లక్షణాలను అలవరచి వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
బుధవారం 05 నవంబర్ 2025

# జాబ్ ట్రైనింగ్ కొరకు వెళుతున్న విద్యార్థులు

**ఖానాపూర్ టౌన్ నవంబర్ 4 సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వృత్తివిద్య కోర్సులను చదువుతున్న విద్యార్థులు థియరీ తరగతులను



పూర్తిచేసుకుని ప్రాక్టికల్ గా నేర్చుకోవడానికి జాబ్ ట్రైనింగ్ కు వెళ్తున్నారు. ఈ జాబ్ ట్రైనింగ్ డిసెంబర్ నెలలో పూర్తి అవుతుందని ప్రిన్సిపాల్ ఆనందం తెలిపినారు. జాబ్ ట్రైనింగ్ కు వెళ్తున్న విద్యార్థులతో ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం ఫోటోలు దిగినారు. ఈ కార్యక్రమంలో ఎజిఎంసి సరిత, లెక్చరర్లు శ్రీదేవి, హామీద్, నాగరాజు, జాకబ్, రఘువీర్ కుమార్, బాపు, సుభాష్, సిర్గ రవి, నరహరి, ఒకేషనల్ విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో నషా ముక్త్
# భారత్ అభియాన్ కార్యక్రమం

**ఖానాపూర్ టౌన్ నవంబర్ 4 సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం బజరంగదళ్ ఆధ్వర్యంలో నిర్వహించినారు. ఈ




సందర్భంగా కాశవేణి ప్రణయ్ మాట్లాడుతూ దేశంలోని యువతను నిర్వీర్యం చేయడానికి యువతకు డ్రగ్స్ ను అలవాటు చేస్తున్నారని అన్నారు. యువత కు డ్రగ్స్ అలవాటు చేసి వారిని బలహీనులుగా, పిరికివారిగా, నపుంసకులుగా తయారు చేస్తున్నారని అన్నారు. భారతదేశంలో 6.5 కోట్లమంది యువకులు డ్రగ్స్ కు బానిస అయినారని, 7,8,9,10 వ తరగతులు చదువుతున్న విద్యార్థులు 10 శాతం ఎక్కువగా ఉన్నారని అన్నారు. విద్యార్థులు చెడు మార్గంలో కాకుండా మంచి వైపు వెళ్లి భవిష్యత్తు ను బంగారు మయం చేసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్. ఐ. జ్యోతి మణి, వ్యాపారవేత్త జితేందర్, దర్శనాల రాకేష్, రాజశేఖర్, లోకేష్, మధుకర్, సంజయ్, రోహిత్ తదితరులు ఉన్నారు.

# గర్భిణీలను సాధారణ ప్రసవాలకు ప్రోత్సహించాలి

**జైపూర్ నవంబర్ 4 సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీలను సాధారణ ప్రసవాలకు ప్రోత్సహించాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఎస్ అనిత ఆశా కార్యకర్తలకు సూచించారు.మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశాలకు సమీక్ష సమావేశం నిర్వహించి, ఆసుపత్రిని జిల్లా వైద్య అధికారి డాక్టర్ అనిత మంగళవారం పరిశీలించారు. ఆశాలు తమ పరిధిలోని గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతూ వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ప్రతి గర్భవతి వివరాలను రికార్డులో నమోదు చేసి, సమయాన్నికూలంగా టీకాలు ఇప్పించి, 102 సర్వీస్ ద్వారా స్కానింగ్ సేవలు అందించాలని తెలిపారు.హై రిస్క్ గర్భవతుల వివరాలు వైద్యులకు సమాచారం అందించాలన్నారు. పరిసరాల పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ... చిన్నపిల్లలు ,వృద్ధులు, గర్భిణీల ఆరోగ్యంపై జాగ్రత్త పడాలని తెలిపారు.ప్రభుత్వ కార్యక్రమాలలో అంగన్వాడి, పంచాయతీ సిబ్బందిలతో పాటు ఇతర స్త్రీ శక్తి, ఎన్జీవోల ద్వారా చేపట్టే కార్యక్రమాల్లో ఆశాలు అందుబాటులో ఉండాలని చెప్పారు.



# పరిసరాల పరిశుభ్రత మన అందరి కనీస బాధ్యత

## - ఎంపిఓ సత్యనారాయణ

**మందమర్రి, నవంబర్ 4, సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని ప్రతి గ్రామపంచాయితిలోని ప్రజలు తమ ఇళ్ళను, వీధులను, ఊరిని పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన స్వచ్ఛమైన సమాజాన్ని నిర్మించవచ్చని మండల పంచాయతీ అధికారి ఎం. సత్యనారాయణ అన్నారు. మంగళవారం మండలంలోని మామిడి గట్టు, ఆదిల్‌పేట గ్రామ పంచాయతీలను సందర్శించి కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామపంచాయితీని ప్లాస్టిక్ రహిత సమాజంగా తీర్చిదిద్దేందుకు ప్రజల సహకారం ఎంతో అవసరమని, ఆ దిశగా అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, బాధ్యతాయుతంగా అందరూ కలిసికట్టుగా పని చేయాలని కోరారు. గ్రామంలో ఎక్కడపడితే అక్కడ చెత్త వేయరాదని, ఇంటి పరిసరాలలో గుంతలు ఏర్పడకుండా చూసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇంటింటికి తిరిగి చెత్త సేకరించే సమయంలో గ్రామపంచాయతి ట్రాక్టర్లలో తడి చెత్త, పొడి చెత్త వేర్వేరుగా సేకరించి, కంపోస్టు షెడ్ నందు వర్మీ కంపోస్ట్ ఎరువును తయారు చేయాలని, తద్వారా రైతులకు సేంద్రియ వ్యవసాయానికి ఎరువులుగా ఉపయోగపడుతుందని తెలిపారు. ఆయా గ్రామాల్లోని ఇంటి పన్ను వసూలును వేగవంతం చేసి ఈనెల 15 వరకు అన్ని గ్రామ పంచాయతీలలో 100 శాతం పూర్తి చేయాలన్నారు. అన్ని రకాల రిజిష్టర్లు నిర్వహిస్తూ, వాటిని అప్డేట్ చేయాలన్నారు. పెండింగ్ లో ఉన్న ట్రేడ్ లైసెన్స్ లను వెంటనే రెన్యువల్ చేయించాలని, ఆర్టీఐ దరఖాస్తులకు వెంటనే సమాధానం ఇచ్చి పెండింగ్ లేకుండా చూసుకోవాలని, ఫైనాన్షియల్, నాన్ ఫైనాన్సియల్ ఆడిట్ పేరాలను డ్రాప్ చేయించుకోవాలని సూచించారు. పంచాయతి కార్యదర్శులు ప్రతీరోజు ఉదయం విధులకు హాజరై 9 గంటల లోపు పిఎస్ యాప్ లో హాజరు కావాలని, అలాగే డిఎస్ఆర్ నమోదు చేయాలని సూచించారు. గ్రామ పంచాయతీలలో పని చేస్తున్న మల్టీ పర్పస్ వర్కర్లకు వెంటనే ఇన్సూరెన్స్ పాలసీలు చేపించి అట్టి సమాచారమును వారికి తెలియజేయాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పి సంధ్యారాణి, సిబ్బంది పాల్గొన్నారు.



## సాంస్కృతిక పోటీలు కళాకారుల మానసిక
# అభివృద్ధికి దోహదం చేస్తాయి

**- సింగరేణి కంపెనీ స్థాయి సాంస్కృతిక కళాకారుల ఎంపిక పోటీలు**
**- సింగరేణి ఉద్యోగులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి**
**- ఏరియా జీఎం ఎన్ రాధాకృష్ణ**

**మందమర్రి, నవంబర్ 4, సూర్య మేజర్ న్యూస్.**

సింగరేణి ఉద్యోగుల సంక్షేమంలో భాగంగా నిర్వహిస్తున్న సింగరేణి కంపెనీ స్థాయి సాంస్కృతిక పోటీలు కళాకారుల మానసిక అభివృద్ధికి దోహదం చేస్తాయని ఏరియా జనరల్ మేనేజర్ ఎన్ రాధాకృష్ణ అన్నారు. వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ & గేమ్స్ అసోసియేషన్ (కల్చరల్) ఆధ్వర్యంలో 2025-26 సంవత్సరానికి గాను సింగరేణి కంపెనీ స్థాయి సాంస్కృతిక కళాకారుల ఎంపిక



పోటీలను ఏరియాలోని సింగరేణి సీఈఆర్ క్లబ్ లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. 21 సాంస్కృతిక కళలతో రెండు రోజుల పాటు కొనసాగనున్న పోటీలకు 11 ఏరియాల నుండి 250 మంది సింగరేణి కళాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏరియా జీఎం ఎన్ రాధాకిష్ణ హాజరై జెండా ఆవిష్కరించి, జ్యోతి ప్రజ్వలన చేసి సాంస్కృతిక పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ క్రీడలు సింగరేణి సంస్థలో ప్రతి ఒక్కరిలో ఒక సెలబ్రేషన్ లాగ నిలుస్తాయని అన్నారు. బొగ్గు గనులలో పనిచేస్తున్న ఉద్యోగుల సంక్షేమం, శారీరక సౌఖ్యం కోసం సింగరేణి యాజమాన్యం ఎన్నో కార్యక్రమాలను చేపడుతుందని అందులో భాగంగా వారి ఆరోగ్య విషయంలోనూ శరీర మానసిక ఉల్లాసం కొరకు ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలను చేపడుతోందని అన్నారు. ఆరోగ్యంగా, ఉల్లాసంగా ఉండేందుకు తమ నిత్య జీవిత విధుల్లో భాగంగా ప్రతి ఒక్కరు వ్యాయామం చెయ్యాలని, ముఖ్యంగా సింగరేణి ఉద్యోగులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, క్రీడలు, సాంస్కృతిక కార్యకలాపాలలో భాగం చేసుకోవాలని సూచించారు. సింగరేణి ఏరియాలోని మణుగూరు నుండి గోలేటి ఏరియాల వరకు ఈ కంపెనీ లెవెల్ సాంస్కృతిక పోటీలు మన మందమరి ఏరియాలో నిర్వహించుకోవడం ఆనందదాయకమని అన్నారు. కళాకారులందరూ మీ మీ ప్రతిభ ప్రావీణ్యములను కనపరిచి బహుమతులను అందుకొని, మీ ఏరియాలకు మంచి పేరు తేవాలని, అలాగే గెలుపొందిన వారు కోలిండియాలో జరుగు సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని మన సింగరేణి సంస్థకు మంచి పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, సీఎంఓఏఐ అధ్యక్షులు రమేష్, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, క్రీడల గౌరవ కార్యదర్శి, సీనియర్ పిఓ కార్తీక్, ఏరియాల క్రీడల సూపర్వైజర్లు డి జాన్ వెస్లీ, సిహెచ్ అశోక్, ఎం నరేందర్ రెడ్డి, పరస శ్రీనివాస్, హెచ్ రమేష్, మందమరి ఏరియా క్రీడల సంయుక్త కార్యదర్శి శివకృష్ణ, సింగరేణిలో అన్ని ఏరియాల కల్చరల్ కోఆర్డినేటర్లు, కళాకారులు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.




## బాలికలకు చట్టాలపై
# అవగాహన కలిగి ఉండాలి ఎస్సై హైమ

**నస్పూర్, నవంబర్ 4, సూర్య మేజర్ న్యూస్:**

మైనర్ బాలికలకు, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, టీ సేఫ్ ఆప్ గురించి సేఫ్ ఆప్ గురించి, పూర్తిగా తెలుసుకోవాలని, షీ టీం ఎస్ఐ హైమా అన్నారు. నస్పూర్ లోని బ్రిలియంట్ మోడల్ హై స్కూల్ లో మంగళవారం



విద్యార్థులకు, ఫోక్సో కేసులు, బాలికల మిస్సింగ్, టీ సేఫ్ అప్ గురించి నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ, మైనర్ బాలికలు అవగాహన లేకపోవడం, వలన ఆవేశంలో ఇంటి నుంచి వెళ్లిపోవడం వలన వచ్చే ఇబ్బందులు, ఫోక్సో చట్టాలపై అవగాహన కల్పించినారు. డయల్ 100, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి పూర్తిగా అవగాహన కల్పించినారు. ఈ కార్యక్రమంలో, షీ టీమ్ సభ్యులు శ్రవణ్, జ్యోతి, దివ్య, భరోసా సిబ్బంది ప్రియాంక, నవ్య కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలి
# జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ అనిత

**నస్పూర్, నవంబర్ 4, సూర్య మేజర్ న్యూస్:**

ప్రజలకు వచ్చే వ్యాధుల పట్ల, పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని, మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ అనిత అన్నారు. నస్పూర్ మండలం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను మంగళవారం ఆకస్మికంగా సందర్శించి ఆశా కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆశా కార్యకర్తలు తమ పరిధిలోని గ్రామంలో ఇంటింటికి తిరిగి వైద్య సేవలను అందించడంలో ముందుండాలని అన్నారు. ప్రతి గర్భవతి వివరములను నమోదు చేయించడం, ప్రభుత్వాసుపత్రిలోనే సాధారణ ప్రసవాలు చేయడం, వంటి వాటి పైన పూర్తిగా అవగాహన కలిగించినారు. పిల్లల్లో పోషకార రూపంతో బాధ పడుతున్న వారి వివరములను సేకరించి, అంగన్వాడీ కార్యకర్తకు తెలియజేసి పోషకాహారం అందే విధంగా, చూడాలని ఆదేశించారు. వ్యాధులు ప్రబల కుండా గ్రామపంచాయతీ సిబ్బంది సహకారంతో చర్యలు చేపట్టాలని అన్నారు. గ్రామంలో తిరిగినప్పుడు ప్రజలలో వ్యాధుల గురించి అవగాహన కల్పించాలని అదేవిధంగా వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలియజేశారు. బిపి షుగర్ డయాబెటిస్ క్యాన్సర్లు ఇంకా ఇతర మానసిక ఆరోగ్యానికి సంబంధించిన వ్యాధులపై ఆశా వర్కర్లకు అవగాహన కల్పించినారు. ఈ ఈ కార్యక్రమంలో, నస్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ ఎన్ వెంకటేష్, డాక్టర్ వంశీకృష్ణ సి హెచ్ ఓ, ఆర్ఎస్ పద్మ డి పి హెచ్ ఎన్, ఆశా ఆరోగ్య కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

